www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 13 జూన్ 2023

5

తూర్పుగోదావరి

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రతి ఒక్కరూ శాస్త్రీయదృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢచారాల నుంచి శాస్త్రీయత వైపు ప్రజలని నడిపించేందుకు జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక యుటిఎఫ్ హోమ్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభ ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అధ్యక్షులు ఎన్.రవిబాబు మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా కొందరు విజ్ఞానాన్ని వదలి అజ్ఞానం వైపు పయనిస్తున్నారని అన్నారు. సైన్స్ వద్ధి చెందిన కొలదీ ప్రజలు అజ్ఞానాన్ని వీడి, కొత్తవి నేర్చుకోవాలనే జిజ్ఞాస కలిగి ఉండాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ సిహెచ్.నిశ్చల్, మణికంఠ గోపికృష్ణ పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో ఆన్‌లైన్ సేవలు..?

ప్రతిపాదనలు సిద్ధం చేసిన కేంద్రం

తొలుత డీలర్లకు శిక్షణ.. ఆ..పై అమలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రేషన్ దుకాణాలు ఇక కామన్ సర్వీస్ సెంటర్లు(సిఎస్‌సి)గాను సేవలందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందా..? అంటే ఔనన్‌ సమాధానం విన్పిస్తోంది. రేషన్ డీలర్లకు వచ్చే కమీషన్ అరకొర కాగా ఖర్చులకు సరిపోని పరిస్థితి నెలకొన్న విషయం విదితమే. రాష్ట్రంలో ఇంటింటికీ రేషన్ అమలు నేపథ్యంలో రేషన్ డిపోల ప్రాధాన్యత క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో డీలర్లకు ఆదాయం సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ సరుకుల పంపిణీతో పాటు ఆన్‌లైన్ సేవలతో కొంతమేర ఆర్థిక ప్రగతి ఉండనుందనేది ప్రభుత్వ భావన. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. జిల్లాలోని 19 మండలాల పరిధిలో 500లకు పైగా రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే ఎండియు ఆపరేటర్లకు సరుకులను అందిస్తున్నారు.

గతంలో ప్రతిపాదనలు పంపారు

రేషన్ డిపోలలో ఆన్‌లైన్ సేవలు గురించి ప్రస్తుతం ఆలోచన లేదు. గతంలో ఆన్‌లైన్ సేవలు అమలు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఆ తర్వాత ఆన్‌లైన్ సేవల గురించిఎటువంటి వివరాలు కోరలేదు. కావున ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. కావున జిల్లాలో ఇప్పట్లో అమలయ్యే పరిస్థితి లేదు.

–కె. ప్రసాదరావు పౌరసరఫరాల సంస్థ జిల్లా అధికారి

రేషన్ షాపులలో ఆన్ లైన్ సేవలు

జాతీయ ఆహారభద్రత చట్టం 2015 అమలులోకి రాకముందు కిలోకు 20 పైసల చొప్పున క్వింటాల్‌కు రూ.20 డీలర్లకు కమీషన్ వచ్చేది. అయితే చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి కమీషన్ రూ.70కి పెరిగింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.35, రాష్ట్ర ప్రభుత్వం రూ.35 చొప్పున చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ఒక్కో కార్డు ట్రాన్సక్షన్ చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.17 అదనంగా ఇస్తోంది. గతంలో కమీషన్ బకాయిలు 25 శాతం మాత్రమే ఇచ్చారని రేషన్ డీలర్‌లు ఆందోళన చెందుతున్నారు. ఇకపై సిఎస్‌సి సెంటర్‌గా మార్చి ఆన్‌లైన్ సేవలందించనున్నట్లు తెలుస్తోంది. ఐటీ రిటర్న్స్, ఆధార్ సీడింగ్, ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఉజ్వల కనెక్షన్, ప్రధామంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పెన్షన్ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన, డీజీపే, విద్యాసేవలు, సూక్ష్మ తయారీ యూనిట్లు ఇలా 56 రకాల సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

రేషన్ దుకాణం

మినీ సిలిండర్లపై వీడని పీటముడి

ఎల్‌పిజీ మినీ గ్యాస్ సిలిండర్లను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశం నేటికి కార్యరూపం దాల్చలేదు. వాణిజ్యపరమైన సిలిండర్లు కావడంతో ధర ఎక్కువ ఉన్నందున విక్రయాలు అంత సులభం కాదని రేషన్ డీలర్లు తేల్చి చెబుతున్నారు. రేషన్ డీలర్లను ఒప్పించేందుకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే కేజీల సిలిండర్‌ను విక్రయిస్తే కేవలం రూ.40 మాత్రమే కమీషన్ వస్తుండడంతో రేషన్ డీలర్లు విముఖత వ్యక్తం చేస్తున్నారు. మినీ సిలిండర్ల వ్యవహారం ఎటూ తేలకపోగా సీఎస్‌సీ సెంటర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది.

దళితులపై దాడి అమానుషం

- కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు, జిల్లా కార్యదర్శి రాంబాబు
- తిరుమలయ్యపాలెం ఘటనలో బాధితులను పరామర్శించిన

బాధితులను పరామర్శిస్తున్న జువ్వల రాంబాబు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం , గోకవరం

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవం గోకవరం మండలం తిరుమలయ్య పాలెంగ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే కార్యక్రమంలో గ్రామ పెత్తనదారులు, పోలీసులు దళితులపై దాడిచేయడం అమానుషమని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు అన్నారు. ఈ ఘటనలో ఇద్దరు మహిళల కాళ్లు విరగ్గొట్టడాన్ని ఆయన ఖండించారు. శనివారం రాత్రి తిరుమలయ్య పాలెంలో అగ్రవర్ణాలు, పోలీసులు చేసిన దాడిలో తీవ్రంగా గాయాలపాలైన బోయిడ సుబ్బలక్ష్మి బోయిడ మహాలక్ష్మిలు రాజమహేంద్రవరం దానవాయి పేటలో ఉన్న గాంధీ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. వారిని జువ్వల రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా జువ్వల రాంబాబు మాట్లాడుతూ తిరుమలయ పాలెం గ్రామంలో దళిత పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. దానిని సహించని అగ్రకుల పెత్తనం దారులు విగ్రహాన్ని తొలగించారన్నారు. మరలా దళితుల ఆత్మగౌరవానికి ప్రతిబింబంలా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండగా గ్రామ అగ్రకుల పెత్తనం దారులు పోలీసులు సహకారం తో దళిత పేటలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసి విగ్రహాన్ని తొలగిస్తుండగా, దళితులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఎటువంటి సమస్యాతలెత్తకుండానే పోలీసులు గ్రామ పెత్తనం దారులతో కలిసి దళితులు, మహిళల పైన లాఠీలు ఝులిపించడం పరిగెత్తించి కొట్టడం అమానుషమన్నారు. తిరిగి దళితులు పైన విధులకు ఆటంకం క్రింద కేసులు పెట్టడం అన్యాయమనీ, పరామర్శించడానికి వెళ్ళిన వాళ్ళపై కేసులు పెట్టడం దారుణమని అన్నారు. తక్షణమే ఈ ఘటనకు కారకులైన అగ్రకుల పెత్తందారులు పోలీసు అధికారులపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. వెంటనే గ్రామంలో దళితులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

వేగవంతంగా అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజల నుంచి వచ్చే అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన లో పాల్గొని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఇళ్ల స్థలాలు, భూవివాదం, పౌరసరఫరాలు తదితర అంశాలకు సంబంధించి ఐదుగురి నుంచి ఆర్‌డిఒ అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సమస్యల పరిష్కారం కోసం జవాబుదారీ తనం తో కూడిన పని తీరు పై స్పష్టంగా ఆదేశాలను ఇచ్చారన్నారు. డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజలు హాజరైన కమిషనర్ కు పలువురు వినతులు అందచేశారు . మంచినీరు, పారిశుధ్యం, ఇంటిపన్ను మార్పు వంటి తదితర అంశాలపై 16 మంది అర్జీలరు అందజేశారు. ఇంటి పన్ను వేయడం లేదని సింహాచల్ నగర్ కి చెందిన ఎ.స్వప్న, ఎవిఅప్పారావు రోడ్ నందు బాబానగర్ 6వ వీధి నివాసులు స్పిరిట్ హౌస్ కిచెన్ గది నుంచి కాలుష్యం, డిజె శబ్ద కాలుష్యం పై పరిష్కారం కోసం ఐ. కిషోర్ కుమార్ తదితరులు, గాదాలమ్మ నగర్ వాసులు డ్రైనేజ్ సమస్య పరిష్కారం కోసం, భారీ వాహనాలు వలన ఇబ్బందుల పై పలువురు అపార్ట్మెంట్ వాసులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పియం సత్యవేణి, అధికారులు పాల్గొన్నారు.

చాగల్లులో వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి- చాగల్లు

చాగల్లు గ్రామ వాలంటీర్లకు సోమవారం పంచాయతీ వద్ద వందనం అనే కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి ట్యాంకర్ ప్రారంభం

రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ కుమార్ సహకారంతో చాగల్లు మండలానికి రూ.8.7లక్షల విలువగల ఉచిత మంచినీటి ట్యాంకును బహూకరించారని చాగల్లు పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ అన్నారు. ఈ ట్యాంకర్‌ను సర్పంచ్ ప్రారంభించారు.

కరెంటు కష్టాలపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-కడియం

కడియం స్థానిక ఎలక్ట్రికల్ ఎఇ కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని అధ్వర్యంలో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడుతూ కడియం మండలంలో కరెంట్ సమస్య వర్ణించలేని విధంగా ఉందన్నారు. కాయ కష్టం చేసుకుని ఇంటికి వచ్చేసరికి కరెంటు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర రైతు నాయకులు అన్నందేవుల చంటి, ఎం.సత్యనారాయణలు మాట్లాడుతూ కరెంటు అధికంగా తీయడం వలన నర్సరీ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని,పాత ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నచోట కెపాసిటీ పెంచి కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, వాసంశెట్టి నాగబాబు, వరగోగుల వెంకటేశ్వరరావు, నేలపూడి కింగ్, జల్లి కపారావు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

మద్యం షాపు తరలించాలని నిరసన

ప్రజాశక్తి -సీతానగరం

మద్యం షాపు తరలించాలని రఘుదేవపురం గ్రామానికి చెందిన ఎస్‌సి, ఎస్‌టి, ఎస్‌టి, బిసి నాయకులు సోమవారం సీతానగరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ సత్యనారాయణ రాజుకి ఫిర్యాదు చేశారు.

వివరాలు ఇవి.. రఘుదేవపురం గ్రామానికి శ్మశాన వాటిక ఉంది. దాతలు అక్కడ స్నానాలు చేయుటకు వాటర్ ట్యాంక్ నిర్మించారన్నారు. వాటర్ ట్యాంక్ వద్ద మద్యం షాపు ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతే కాకుండా శ్మశానానికి వెళ్ళే దారిలో మద్యం షాపు దానికి అనుబంధంగా బెల్టు షాపులు కూడా ఉన్నాయి. తాగిన ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, శ్మశానానికి వెళ్ళే దారిలో మోటార్ వాహనాలు అడ్డుగా పెడుతున్నారన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన వారు వచ్చి తాగి గొడవలు చేస్తున్నారని అన్నారు. శ్మశాన వాటికలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇరుకైన మార్గం కావడంతో శ్మశానానికి మతదేహాన్ని తీసుకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శ్మశాన వాటికకు వెళ్లే దారిలో ఉన్న మద్యం షాపును వేరొక చోటకు తరలించాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాల నాయకులు కొప్పాక రాజారావు, పసలపూడి రామారావు, పంతుల శ్రీను, పంతుల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

భవిష్యత్ కూడా పవర్ కట్ లాంటిదే నాయనా..!!!

జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

వైసిపి ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది జగనన్న విద్యాకానుక కిట్లను అందజేసింది. సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాకానుక కిట్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, కుట్టుకూలితో సహా మూడు జతల యూనిఫామ్ క్లాత్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతోపాటు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ(6–10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ(1–5 తరగతి)తో కూడిన జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు.

రాజమహేంద్రవరం(రూరల్) విద్యాశాఖలో వినూత్నమైన మార్పులు తీసుకువచ్చి ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు చదువుకునే విధంగా పాఠశాలలు పున్ణ ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుక కిట్లను అందజేసిన ఘనత రాష్ట్ర చరిత్రలో సిఎం జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి డా.తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాజమండ్రి రూరల్ మండలం సాటిలైట్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా కానుక (నాల్గవ విడత) జిల్లాస్థాయి కార్యక్రమంలో హోం మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ మాధవీలత, స్థానిక ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, రూడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి తో కలసి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 990 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,21,730 మంది విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డిఇఒ ఎస్.అబ్రహం, ఎంఇఒ తులసీదాస్, హెచ్‌ఎం బత్తిన రాజేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ.. అనేక వసతులు కల్పిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ కె దినేష్ కుమార్ అన్నారు. స్థానిక కంటిపూడి రామారావు ఉన్నత పాఠశాల్లో సోమవారం రాజమహేంద్రవరం అర్బన్ మండల స్థాయి “జగనన్న విద్యా కానుక” పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ నివేదిక అందజేశారు. రాజ మహేం ద్రవరం అర్బన్‌లో 17,232 కిట్లను నేడు అన్ని పాఠశాల ల లోనూ అందజే స్తున్నారని తెలిపారు. రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు తగ్గట్టు చదువుకోవాలన్నారు. విద్యార్థుల కు ముఖ్య అతిథుల సమక్షం లో విద్యా కానుక అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దుర్గాప్రసాద్ ఆహూతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర వైసిపి అధ్యక్షులు అడపా శ్రీహరి, వైసిపి బి సి సెల్ అధ్యక్షులు మజ్జి అప్పారావు, ఇఎస్ఐ డైరెక్టర్ షోడదాసి సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. జగనన్న విద్యా దీవెన కానుక పంపిణీలో భాగంగా నగరంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ మీడియం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే విద్యాపరమైన తీవ్రమైన వెనుకబాటుతనానికి గురవుతున్న సమాజం ముస్లింలేనని, కానీ, నేడు జగనన్న సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ముస్లిం సంక్షేమానికి పెద్దపీట వేయడం ద్వారా మైనార్టీల సర్వతోముఖాభివద్ధి విషయంలో ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో స్పష్టమవుతుందని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం షేక్ ముర్తుజా, టి సరోజినీ, షేక్ నజీమున్నీసా, విద్యార్థుల తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **గోకవరం** జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం గంధం ప్రమీల రాణి అధ్యక్షతన పాఠశాల పిఎంసి ఛైర్మన్ ఎస్‌ఎస్. గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారాఉ. మండలం వైసిపి పాటి రాంబాబు విద్యార్థులకు జగనన్న విద్య కానుక కిట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాకరపు ధర్మరాజు, సచివాలయం కన్వీనర్ దెంగేటి వెంకటరత్నం, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్ పెనుగొండ సత్యానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మల్లిన వెంకట నరసమ్మ పరిషత్ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు ఎం.విశ్వప్రసాద్ అధ్యక్షతన జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ నిర్వహించారు. ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని జగనన్న విద్యాకానుక కిట్లు, మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలలలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు చేతుల మీదుగా కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉండ్రాజవరంలో గ్రామ సర్పంచ్ మెండే వెంకటరావు, తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్‌లు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కడియం** ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించడానికి ప్రభుత్వం కషి చేస్తోందని ఎంఈఓ లజపతిరాయ్ పేర్కొన్నారు. కడియం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ అధ్యక్షతన జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంఇఒ లజపతిరాయ్, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.లక్ష్మి, ఉప్పులూరి హనుమంతరావు, శాకా పట్టాభి, దొడ్డా బుజ్జి, ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** ఎంపిపి జొన్నకూటి పోసిరాజు జడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా కానుక కిట్ల ను తాళ్లపూడి లోని పరస పద్మరాజా రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ప్రజాప్రతినిధులు అందజేశారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. **చాగల్లు** విద్యా కానుక కార్యక్రమాన్ని బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురువెల్లి కుమారి విద్యా కమిటీ చైర్మన్ కోలాటి కాంతా రావు, ఎఎంసి వైస్ చైర్మన్ ఉండవల్లి శ్రీనివాస్ చాగల్లు మండల జెసిఎస్ ఇంచార్జ్ మూల వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లు అందజేస్తున్న మంత్రి వనిత, కలెక్టర్ మాధవీలత తదితరులు

పరమేశ్వరరావుకు సత్కరిస్తున్న దృశ్యం

మాజీ సర్పంచ్ నామన పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రజలందరికీ ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ అందరికీ అందుబాటులో ఉండే టిడపినేత, తాళ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు పుట్టినరోజువేడుకలు సోమవారం ఘనంగానిర్వహించారు. స్థానిక తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో సోమవారం యన్‌పిఆర్‌యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేయడంతో పాటు ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి యువజన విభాగం నాయకులు గోలి మణికంఠ, నామ సురేంద్ర, ఎన్.లిఖిత్ లతో పాటు ఎన్‌పిఆర్ యూత్ సభ్యులు కె.కిరణ్, జి.ప్రసాద్, ఎ.డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఇ రాజేశ్వరరావు పుట్టినరోజు

ప్రజాశక్తి- చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన ఇరిగేషన్ ఇఇ నత్త పరమ రాజేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు చాగల్లు, నెలటూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్లబ్ అధ్యక్షులు పిచ్చుకల వీర వెంకట సత్య నారాయణ ఇరిగేషన్ ఇఇ రాజేశ్వరరావుకు జ్ఞాపిక అందజేసి సభ్యులందరి సమక్షంలో కేక్ కట్ చేయించారు. రాజేశ్వరరావు ఇంజినీరుగా పోలవరం ప్రాజెక్టులో పని చేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న రైతులందరికీ ఎన్నో విశిష్ట సేవలు అందించారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆళ్ల సత్తిబాబు, ఆళ్ళ వి.వి.సత్య నారాయణ, కోడి నాగేశ్వరరావు, కె.శ్రీనివాస రావు, కె.సూర్య ప్రకాష్, కోడూరి రామకృష్ణ, గ్రంధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల పునర్మిర్మాణానికి శంకుస్థాపనలు

ప్రజాశక్తి – సీతానగరం

మండలంలో పలు ఆలయ పునర్నిర్మాణాలకు ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా సోమవారం శంకుస్థాపనలు చేశారు. ముందుగా సీతానగరంలో సీతారామాలయం ఆలయ శంకుస్థాపన, కాటవరంలో రామ లింగేశ్వర ఆలయ శంకుస్థాపనలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, టిటిడి శ్రీ వాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో 117 ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంఘమిత్ర విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల గ్రామంలో స్థానిక సంఘమిత్ర విద్యాలయ నందు సోమవారం ఏలూరు జిల్లా గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభావంతులైన విద్యార్థులకు గ్రోసు గోపాలయ్య స్మారక ప్రతిభ అవార్డుల కార్యక్రమం జిల్లా అధ్యక్షులు అంబటి గురుమూర్తి అధ్యక్షతన జరిగినది. ఈ ప్రతిభ వార్డులకు 10వ తరగతిలో పాపోలు ఆంజనేయ శ్రీ 586 మార్కులు, ముత్తంశెట్టి జయశ్రీ దుర్గా 580 మార్కులు, గుడ్దేటి ధాత్రి శ్రీ సాయి అన్విత 576 మార్కులు, తెర్లాపు తేజశ్రీ 556 మార్కులు సాధించగా వీరితోపాటు ఇంటర్‌లో వంగల ముఖేష్ 954 మార్కులు, పాపోలు యశస్విని సాయిశ్రీ 940 మార్కులు, పాపోలు చందన శ్రీ 928 మార్కులు, బిక్కంటి మహేష్ 915 మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థిని, విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, మెమెంటో, రూ.5000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా సంఘ అధ్యక్షులు అంబటి గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని ప్రతిభవంతులను గుర్తించి ప్రతిభా అవార్డులు ఇస్తున్నామని, అదేవిధంగా ప్రతి తల్లి, తండ్రి పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటేనని మరొకటి ఏది కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాపోలు వెంకట శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ చెన్నం వెంకటేశ్వరరావు, దూబచర్ల సంఘ కార్యదర్శి కెల్లా గణేష్, దూబచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కడియపులంక ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా రాంజీ

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక గ్రామ ఇంఛార్జ్ సర్పంచ్ గా పాటంశెట్టి రాంజీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మార్గాని అమ్మాణి గత నెలలో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన విషయం విదితమే , గ్రామ ఉపసర్పంచ్ గా ఇప్పటివరకూ కొనసాగుతున్న పాటంశెట్టి రాంజీ సోమవారం నుండి ఇంఛార్జ్ సర్పంచ్ గా కొనసాగనున్నారు. మండల పరిషత్ పరిపాలనాధికారి చంద్రరావు సోమవారం పంచాయతీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి , జిల్లా కలెక్టర్ ద్వారా అందిన ఉత్తర్వులను సభ్యులకు తెలియపరచి , అనంతరం ఇంఛార్జ్ సర్పంచ్ గా ఎంపికైన ధవపత్రాలను రాంజీకి చంద్రరావు అందజేశారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకూ పూర్తి బాధ్యతలు , అన్ని అధికారాలతో ఇంఛార్జ్ సర్పంచ్ గా రాంజీ కొనసాగనున్నారు.

కడియాలమ్మ మృతి తీరని లోటు

ప్రజాశక్తి-గోపాలపురం

మాజీ మండల కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అనిశెట్టి త్రిమూర్తులు మాతృమూర్తి కడియాలమ్మ ఇటీవల అకాల మృతి చెందడం బాధాకరమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ కడియాలమ్మ గత ఎన్నికలకు కరిచర్లగూడెం గ్రామంలో టిడిపి తరపున ఎంపిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటని ఆమె సేవలను కొనియాడాలి. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వారాహి యాత్ర జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-గోపాలపురం

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

వారాహి యాత్రలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. సోమవారం గోపాలపురం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 14న కత్తిపూడి లో వారాహి యాత్ర జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ యాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నగూడెం మండల అధ్యక్షులు కాట్నం గణేష్, నల్లజర్ల అధ్యక్షులు చోడసాని బాపిరాజు, గోపాలపురం మండలం ఉపాధ్యక్షులు పోసిన గణపతి, వడ్డీ రామలీల, గద్దెడ సత్యనారాయణ, నాగేంద్ర, సతీష్, శ్రీనివాసం తదితరులు పాల్గొన్నారు.

28న దుద్దుకూరులో మహాసభ

ప్రజాశక్తి-దేవరపల్లి

దుద్దుకూరులో జూన్ 28న ప్రగతిశీల కార్మిక సమాఖ్య పికెఎస్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా 2 వ మహా సభ విజయ వంతం చేయాలని కోరుతూ సోమవారం దుద్దుకూరు యూనియన్ ఆఫీస్ వద్ద యూనియన్ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. సభకు పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిబాబు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో సచివాలయం సెక్రటరీ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారుణ సోమ కంపెనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయం సెక్రటరీ మృతి చెదాడు. రాజమహేంద్రవరానికి చెందిన కనకగిరి సత్యరమణమూర్తి పిఠాపురం రూరల్ వెల్దుర్తి సచివాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలానే సోమవారం విధులకు హాజరయ్యారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా బైకు బ్రేకు పట్టేడంతో రోడ్డుపై పడిపోయాడు. తలకు బలమైన గాయమవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు

బంగారం, వెండి అపహరణ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడలోని ఆదివారం శరకణం శ్రీను ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 7.30 కాసుల బంగారు నగలు, 20 తులాల వెండి వస్తువులను చోరీ చేశారు. జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ తెలిపిన వివరాల మేరకు ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఆరుబయట నిద్రించారు. ఇంటి వెనుక తలుపు గుండా దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారని శ్రీను ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా వేలిముద్రల సేకరించారు. ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ఆరుబయట నిద్రించేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్ఐ వెంట ఎఎస్ఐ నూకరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పోలిసుల తెలిపిన వివరాలు ప్రకారం ఉప్పలగుప్తం మండల పరిధిలోని గాడవిల్లి గ్రామానికి చెందిన యువకుడు, మరో బాలిక ఒకరిని ఒకరు ఇష్టపడ్డరు. నెల రోజుల క్రితం నడవపల్లి గ్రామానికి చెందిన బంధువులు ఇంటికి వచ్చిన సందర్భంలో గాడవిల్లి గ్రామానికి చెందిన బాలికను మయమాటలు చెప్పి బలవంతంగా తీసుకొని వెళ్ళాడని కాట్రేనికొన పోలీస్ స్టేషన్ బాలిక కుటుంబ సభ్యులు పిర్యాదు చేశారు. ఈ మేరకు యువకునిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

టివిని బహూకరిస్తునన శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి బహూకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం గ్రామానికి చెందిన యువ నాయకుడు కుడుపూడి శ్రీనివాస్ మూలపొలం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టివిని బహూకరించారు. పాఠశాల హెచ్ఎం జి.సత్యనారాయణ, ఉపాధ్యాయిని కె.అనంతగౌరీలకు దీన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌కు పాఠాలు చెప్పిన విశ్రాంత ఉపాధ్యాయులు రేవు నాగేశ్వరరావు, నీలపల్లి మాజీ సర్పంచ్ రేవు మల్లీశ్వరి తదితరులు శ్రీనివాస్‌ను అభినందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ చేస్తున్న సేవల స్ఫూర్తిగా తన ప్రతి పుట్టినరోజున మంచిపని చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. అందులో భాగంగా టీవీని అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, స్థానిక నాయకులు దడాల హరీష్, సబ్బతి శశికుమార్, ఉండ్రు హరిబాబు, కాపూరి వెంకటేశ్వర్లు, సబ్బతి రామకృష్ణ పాల్గొన్నారు.

స్త్రీ నిధి సొమ్ము నిధుల రికవరీపై దృష్టి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్త్రీ నిధి బ్యాంక్ సొమ్ము రికవరీపై అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వం స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా అమలాపురం రురల్ మండలం బండారులంక క్లస్టర్ పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు అందించిన రుణాల్లో డిఆర్‌డిఎ సిసి చేతివాటం ప్రదర్శించిన విషయం తెలిసిందే. కానీ ఆ సిసి నుంచి ఒక్క పైసా కూడా రికవరీ చేయకపోవడంతో ముమ్మిడివరం పిడి కార్యాలయానికి బండారులంక క్లస్టర్ కు సంబంధించిన వివొఎలు, సిసిని పిలిపించి వారిత పీడీ మాట్లాడారు. దీంతో జూన్ 15వ తేదీ లోపు రూ.10.70 లక్షలు తిరిగి చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు తెలిసింది. దాంతో స్త్రీనిధి సొమ్ము రికవరీ పై అధికారులు దష్టి సారించారు. ఈ మేరకు సోమవారం బండారులంక విఒఎ లతో పాటు గ్రామ సంఘాల సభ్యులతో అధికారులు సమావేశమయ్యారు. నిధులు దుర్వినియోగం పై గ్రామ సమైఖ్య సభ్యులకు శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రసన్న లక్ష్మీ, మేనేజర్ శ్రీనివాసరావు, ఎపియం రమణి తదితరులతో చర్చించారు. స్వాహా చేసిన శ్రీనిధి నిధులు, అధికారులు రికవరీ చేయగలరా లేదా అని పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఉద్యోగ భద్రత కోసం వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలు చేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా జీతాలు పెంచాలని ఆంధ్ర రాష్ట్ర కాంట్రాక్ట్ ఉపాధి హామీ ఉద్యోగులు కోరారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద వారు నిరసన తెలిపారు. అనంతరం స్పందనలో జెసి ఇలాక్కియాకు వారు వినతిపత్రం అందించారు. తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

జాతీయ స్థాయి నాటిక పోటీలు ప్రారంభం

ఆలోచింపజేసిన రైతే రాజు
చప్పట్లు కొట్టించిన 'నాన్న నేను వచ్చేస్తా'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో సోమవారం నుంచి గురువారం జరిగే ప్రథమ జాతీయ స్థాయి నాటికల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్‌లోని దంటు కళాక్షేత్రంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు దివంగత దంటు సూర్యారావు చిత్రపటానికి నిర్వాహకులు, అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో నిర్వహించిన సభలో పలువురు ప్రసంగించి

నానా నేను వచ్చేస్తా.. నాటికలో ఓ సన్నివేశం

నాటకపోటీల గురించి వివరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, కాకినాడ టౌన్ హాల్ అధ్యక్షుడు గొల్లకోటి సత్యనారాయణమూర్తి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెలికాని స్టాలిన్, క్లబ్ ఉపాధ్యక్షులు పివిరావు, మేడపాటి చల్లారెడ్డి, కాకినాడ సీపోర్ట్ సిఇఒ కె.మురళీధర్ మాట్లాడారు. కళా రంగంలో రాణించాలంటే, ముందుగా ప్రతి ఒక్కరూ రంగస్థలం స్టేజీలపై రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు నాటికలను ప్రోత్సహించాలన్నారు. నాటికల ద్వారానే నేడు సమాజానికి సందేశాలు అందుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

ఆలోచింపజేసిన రైతే రాజు నాటిక

ముందుగా కళాంజలి హైదరాబాద్ వారి 'రైతే రాజు' నాటికను ప్రదర్శించారు. సమాజంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ నాటిక ఆలోచింపజేసింది. రైతుల పడుతున్న కష్టానికి గిట్టుబాటు ధర రాక, రియల్ ఎస్టేట్‌కి పొలాలను అమ్ముకోవడం వంటివి ఆలోచింపజేశాయి. రైతులు లేకపోతే ప్రజలు ఏమైపోతారు అన్న సందేశం కన్నీరు తెప్పించింది. రైతుకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా నిలబడుతుందని, రైతుల పక్షాన పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉంటుందని,రైతులను కాపాడుకోవడానికి ఎర్రజెండా చేసే తాపత్రయాన్ని పూసగుచ్చినట్లు చూపించారు. రైతు

కళాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

లేకపోతే మనం బతకలేమన్న సందేశాన్ని రైతే రాజు నాటిక తెలియజేసింది. దీనికి కంచర్ల సూర్య ప్రకాష్ రచన చేయగా కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. అనంతరం గుంటూరు వారి అమతలహరి థియేటర్ ఆర్ట్స్ 'నాన్న నేను వచ్చేస్తా' అనే నాటికను ప్రదర్శించారు దీనికి గంటి రాజేశ్వరి మూల కథ అందించగా తాళ్లభక్తుల వెంకటేశ్వరరావు నాటకీకరణ చేయగా అమతలహరి దర్శకత్వం వహించారు. కన్న కూతురుపై తండ్రి పెంచుకున్న ప్రేమ ఈ నాటికకు మూలకథ. నటులు లహరి, అమృత వర్షిణి మధ్య జరిగిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

యానాం వార్తలు

నేడు కనకాలపేటలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

ప్రముఖ వ్యాపారవేత్త కాటంశెట్టి వెంకట రామ్మూర్తి, యానాం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో స్థానిక కనకాలపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జూన్ 19 రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోనసీమ కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి - యానాం

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక మెట్టకూరు ఫిషర్‌మెన్ పేటలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు పుస్తకాల మోసే వయసులో మూటలు మోస్తున్నారన్నారు. అతి చిన్న వయసులో మానసిక శారీరక వేధింపులకు గురవుతున్నారన్నారు. ప్రమాదకరమైన వ్యవస్థను మార్చి పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది కె.దేవిశ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎం.గీత, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇంటర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు జెసి ఇలక్కియాకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు ప్రారంభమై 12 రోజులైనా నేటికీ పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం అందించలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు గత ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించిందన్నారు. నేటి ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేసిందన్నారు. దీని వల్ల దూర ప్రాంత విద్యార్థులు అర్ధాకలితోనే చదువులు కొనసాగిస్తున్నారన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అనుమతులు లేని ఇంటర్మీడియట్ కళాశాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి తక్షణమే వాటిని మూయించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలో అధిక ఫీజులను

జెసికి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అరికట్టాలలన్నారు. విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, అమ్మకాలను నిరోధించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర ఉపాధ్యక్షులు వాసు, సహాయ కార్యదర్శి సాహిత్ తదితరులున్నారు.

నాలుగు గ్రామాల్లో భూ రీసర్వే

ప్రజాశక్తి-కోటనందూరు

మండలంలో అల్లిపూడి, కాకరాపల్లి, కెఇ.చిన్నపాలెం, ఎల్‌డి పేట గ్రామాల్లో భూ రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా సోమయవారం ఎల్‌డి పేటలో గ్రామ సభ నిర్వహించామని డిప్యూటీ తహశీల్దార్ కె.కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్వాధీనంలో ఉన్న భూమికి రికార్డులో ఉన్న భూమికి వ్యత్యాసం ఏమైనా వస్తే సరి చేసుకునేందు రీసర్వే మంచి అవకాశం అన్నారు. భూ రికార్డులను ఆధార్ కార్డు లింక్ చేయడం వల్ల రాష్ట్రంలో ఎక్కడున్నా భూమి రికార్డును తనిఖీ చేసుకోవచ్చున్నారు. కెఇ.చిన్నయ్యపాలెంలో భూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రీసర్వేకు ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జి.అరుణ్‌కుమార్, సర్వేయర్, విఆర్ఒ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అమలు కోసం వినతి

ప్రజాశక్తి - పిఠాపురం

రజక వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 150 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇచ్చేందుకు జారీ చేసిన జిఒను అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమ వారం స్థానిక ఎంఎల్ఎ పెండెం దొరబాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు మాట్లాడారు. లాండ్రీ షాపులకు, దోబీగాట్‌లకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేసిందన్నారు. నియోజకవర్గంలో ఈ జిఒను తక్షణం అమలు చేసేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకునేల చూడాలని ఎంఎల్ఎను కోరారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రజక సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, ఎస్.రాజేష్, పొన్నాడ సూర్యనారాయణ, కొడమంచిలి అప్పన్న, సత్తిబాబు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కరాటేలో చిల్డ్రన్స్ క్లబ్ విద్యార్థులకు మెడల్స్

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 34 రోజులు పాటు జరిగిన సమ్మర్ క్యాంపులో కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన అమరపిని శ్రీనివాసరావు మెమోరియల్ 2వ నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్- 2023లో పాల్గొని పలు పతకాలు సాధించారని క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ తెలిపారు. శిక్షణ పొందిన 11 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీల్లో పాల్గొనగా 11 మంది విశేష ప్రతిభతో మెడల్స్ సాధించారన్నారు. వీరిలో ఇద్దరు బంగారు, ముగ్గురు రజిత, ఐదుగురు కాంస్య పతకాలు సాధించారన్నారు. అండర్-8 బాలికల విభాగంలో డి.నిఖిల బంగారు పతకం, అండర్-14 విభాగంలో చైతన్యశ్రీ కాంస్యం, అండర్-12 విభాగంలో వై.సూర్యకళ కాంస్య పతకం, అండర్-13 విభాగంలో దాకమిని కాంస్య పతకం, దీక్షిత రజిత పతకం సాధించారన్నారు. అండర్ -8 బాలుర విభాగంలో పూర్ణ భాస్కర్ కాంస్య, అండర్-12 విభాగంలో లోకేష్ రజతం, అండర్-13లో సాయిసందీప్ రజతం, అండర్-14 యోగేశ్వర్ బంగారు పతకం, అండర్-15లో ప్రశాంత్ కాంస్య పతకం, సాకిర్ నాలుగవ స్థానం సాధించారన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చారిత్రాత్మక హితకారిణి సమాజం ఆధీనంలో ఉన్న విద్యా సంస్థలు, హాస్టల్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరారని హితకారిణి సమాజం మాజీ చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ అన్నారు. అయితే యుగపురుషులు కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయాలకు అనుగుణంగా నడవాల్సిన ఆ సంస్థలు ప్రస్తుతం నష్టాలు, కష్టాల బాటలో పయనించడం తమకు ఆవేదన కలిగిస్తోందన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే రూ. 43 లక్షల నష్టంపై ప్రస్తుత పాలక మండలి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్, తెలుగు యువత రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు చింతపల్లి నాని, నగర తెలుగు యువత అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు సాయి దీపక్, ముసిని బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం మొర్రికి ఉచిత శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల, జిజిహెచ్ సంయుక్తంగా మిషన్ స్మైల్ సంస్థ, ముత్తూట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జులై 1 నుంచి 4వ తేదీ వరకు ఉచితంగా గ్రహణం మొర్రి (చీలిక పెదవి, చీలిక అంగిలి) శస్త్రచికిత్సల శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వైద్యులు ఈ శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారన్నారు. జిజిహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో జులై 1న రోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారనానరు. జులై 2 నుంచి 4 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రహణం మొర్రి పిల్లలు, వారి తల్లిదండ్రులకు ప్రయాణ ఖర్చులు, ఆహార సదుపాయాలను ఉచితంగా కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక శిబిరం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు 99853 20492, 99127 08690 నంబర్లకు ఫోన్‌చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తొండంగి మండలం ముసలయ్యపేట వద్ద రాంగ్ రూట్లో ట్రాక్టర్ నడిపి ముగ్గురు యవకులకు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని తెలుగు జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌పికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తొండంగి పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐ, కానిస్టేబుల్ శ్రీనివాసులు కేసును తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. దీనిపై ఎస్‌పి స్పందించారు. నిందితునికి శిక్ష పడేలా చేస్తామన్నారు.

సామర్లకోట చేరుకున్న ఈ-ఆటోలు

సామర్లకోట రూరల్ + క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పర్యవరణం పరిరక్షణకు, కాలుష్య నివారణకు సంబంధించి సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో చెత్తను తొలగించడానికి 9 ఈ - ఆటోలు మున్సిపాలిటీకి చేరాయి. మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అర్నివాస్, మున్సిపల్ ఇఇలు వీటిని సోమవారం పరిశీలించారు. కమిషనర్ రామారావు మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా ఈ ఆటోల ద్వారా సేకరిస్తామన్నారు. విద్యుత్ ఛార్జింగ్ ఆధారంగా నడిచే ఈ- ఆటోలకు ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

అర్చకులు వసతి గృహాలకు భూమిపూజ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రూ.75 లక్షల అంచనాతో నిర్మిస్తున్న అర్చకులు వసతి గృహాలు సముదాయానికి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ భూమిపూజ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఇటీవల పూర్తిచేసుకున్న పలు అభివృద్ధిపనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొత్తగా వేసిన రంగులను, శాలహారం పనులను, ప్రసాదం తయారీ భవనాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

సైనికుల్లా పనిచేయాలి : బోళ్ల

ప్రజాశక్తి-రాజోలు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణన్నారు. సోమవారం రాజోలు లో తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నమూనాలో ఒక భాగం మాత్రమే అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుంచి 2023 వరకూ విద్యుత్ ఛార్జీలను వివిధ రూపాల్లో పెంచి వినియోగదారుల నెత్తిమీద అధిక భారం మోపిందన్నారు. కరెంట్ బిల్లుల పెంపుపై వైసిపి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. ప్రజలపై మోపుతున్న భారాన్ని తగ్గించేందుకు త్వరలోనే ఉద్యమం చేపడతామన్నారు.

మణిపూర్‌లో శాంతి కోసం చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన, హింసాత్మక సంఘటనను తమను చాలా ఆందోళనకు గురిచేస్తున్నాయని రాజమహేంద్రవరం క్రైస్తవ సంఘాల జెఎసి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రెవరెండ్ గెడ్డం నెల్సన్ బాబు, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ మావుళ్ల రమేష్ కుమార్, రెవరెండ్ ఆర్థర్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెఎసి నాయకులు జి.మార్టిన్ శాంతకుమార్, శామ్యూల్, శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవం జూలై 4న ఘనంగా నిర్వహించాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు జిల్లా కలెక్టర్ కె.మాధవీలతకు సోమవారం కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో జెసి ఎన్. తేజ్ భరత్ కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పడాల మాట్లాడుతూ గత జూలై 4వ తేదీన ఆజాదీ కా అమత మహోత్సవంలో భాగంగా అల్లూరి 125వ జయంతి రాజమహేంద్రవరం గోదావరి గట్టున జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి నిలువెత్తు విగ్రహం వద్ద ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించారని ఆయన జెసికు గుర్తుచేశారు. ఈ సంవత్సరం జూలై 4న అల్లూరి 125వ జయంతి ముగింపు ఉత్సవం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ ముగింపు ఉత్సవాల్లో తెలంగాణలోని హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -కరప

కరప మండల కోరుపల్లి గ్రామానికి చెందిన వాలంటరీ మృతి చెందగా వారి కుటుంబానికి సిఎం సహాయ నిధిని నుంచి మంజూరైన చెక్కును ఎంఎల్ఎ కన్నబాబు అందించారు. సోమవారం కాకినాడ, రమణయ్య పేట, వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో వాలంటీర్ వెలుగుబంట్ల మాణిక్యం భర్త శ్రీనివాస్, తండ్రి రెడ్డి నారాయణరావుకు రూ.5.లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, ఎంపిటిసి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం.1-48, కాపురస్తులు, **మల్లాడి దుర్గా ప్రసాద్, తండ్రి: పెద్ద వీర్రాజు** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.P9978362** ది.01.06.2023న సమిశ్రగూడెంలో జిరాక్స్ కోసం వెళ్ళగా అక్కడ నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

మల్లాడి దుర్గా ప్రసాద్, తండ్రి: పెద్ద వీర్రాజు
ఫోన్: 9390362639

సర్టిఫికెట్స్ పడి పోయినవి

ది.11-06-2023న కలిదిండి తేజస్ వర్మ, తండ్రి: గోపాల కృష్ణంరాజు, ముమ్మిడివరం మండలం, చిప్పల పాలెం, నగర పంచాయతీకి చెందిన నేను 2003-2004లో 10వ తరగతి, 2004-2006లో ఇంటర్మీడియట్ మరియు 2011-2012లో ఇంజనీరింగ్ ఈసీఈ పూర్తి చేసియున్నను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను మరియు టీ.సి. (ట్రాన్స్‌పర్) సర్టిఫికేట్స్ జిరాక్స్ నిమిత్తము బైక్ పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ మరియు బి.టెక్ (ఇంజనీరింగ్) మార్క్ లిస్టులతో పాటు ఒరిజినల్ టీ.సి. సర్టిఫికేట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు మరియు టీ.సి. కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు మరియు టీ.సి. ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.

కలిదిండి తేజస్ వర్మ
తండ్రి: గోపాల కృష్ణంరాజు, డో.నెం.16-70, చిప్పలపాలెం, ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్ నెం.98495 56850

మహారాజశ్రీ 1వ అడిషినల్ డిస్ట్రిక్టు జడ్జి (MACT) ఏలూరు వారి కోర్టులో
O.P. 870/2019

Between:
పైనా మోషేకుమార్ -పిటిషనరు
మరియు
కర్రి రాంబాబు @ రాము, వగైరాలు -రెస్పాండెంట్లు

R-1: కర్రి రాంబాబు @ రాము, తండ్రి పేరు: వెంకట్రావు @ సత్యనారాయణ, కారు డ్రైవర్, AP 37-B-2662, సత్యం రైస్ షాపు ఎదురుగా, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంథములో 1వ రెస్పాండెంటుకు తమ కోర్టు ద్వారా పంపించిన సమన్లు అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వులు ప్రకారము **ది. 03-7-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

ఏలూరు — పి.రంగారావు
08-6-23 — పిటిషనరు తరపు అడ్వకేటు

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No. 41/2018

Between:
Smt. Desiraju Indhira alias Indraganti Indhira, W/o. RAmachandra Murthy, Hindu, Age 52 Years, Vanapalli (PO), Kothapeta Mandal, Dr.B.R.A.Konaseema of Kothapeta DMC. ***...Appellant***
AND
Sri Vissapragada Kusha Kumar and Others ***...Respondents***

2nd Respondent:
Sri Sathi Veera Raghava Reddy, S/o. Ganireddy, Hindu, Age 70 Years, Cultivation, D.No. 3-4, Polamuru (PO), Anaparthi Mandal, E.G.Dist.

పై నెంబరు అప్పీలులో 2వ రెస్పాండెంటుకు అప్పీలు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు **ది.23-06-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున 2వ రెస్పాండెంటు వాయిదాకు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచవలయును.** లేని ఎడల 2వ రెస్పాండెంటు పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం, — అప్పీలెంటు ప్లీడరు,
10-6-23. — అమలాపురం.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No. 3/2023

Between:
Sri Pachigolla China Rama Swamy, S/o. Janardhana Rao, Hindu, Age 45 Years, Income Tax Practitiioner, Devangula St, Amalapuram (PO), Dr.B.R.A.Konaseema Dist. ***...Appellant***
AND
Sri Arigela Vara Lakshmi and Others ***...Respondents***

4th Respondent:
Smt. Bandaru Kalyani, W/o. Bhairava Kumar, Hindu, Age 39 Years, House Wife, Nadipudi (PO), Amalapuram Mandal, Dr.B.R.A.Konaseema Dist.

పై నెంబరు అప్పీలులో 4వ రెస్పాండెంటుకు అప్పీలు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు **ది.03-07-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున 4వ రెస్పాండెంటు వాయిదాకు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచవలయును.** లేని ఎడల 4వ రెస్పాండెంటు పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం, — అప్పీలెంటు ప్లీడరు,
10-6-23. — అమలాపురం.

వేలం ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.I.A.No. 271/2015
O.S.No. 101/2015

పిటీషనర్లు (వాద్దు): శ్రీమతి వామిశెట్టి లింగమణి వగైరా
Vs
రెస్పాండెంట్లు (ప్రతివాద్దు): శ్రీ వామిశెట్టి నాగన్న వగైరాలు

ఇందుమూలముగా యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా..! ఈ నెంబరు ఫైనల్ డిక్రీలో పిటీసనర్లు అయిన శ్రీమతి వామిశెటి లింగమణి వగైరాలు, ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పంపకం చేయమని పై నెంబరు పార్టీషను దావా రెస్పాండెంట్లు అయిన వామిశెట్టి నాగన్న వగైరాలపై వేసి, డిక్రీ పొంది, దరిమిలా ఆస్థిని పంపకం చేయమని పై నెంబరు ఫైనల్ డిక్రీ దాఖలు చేసినారు. సదరు ఆస్థి పంపకమునకు వీలుకానందున **ది.24-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు షెడ్యూలు దాఖలా ఆస్తివున్న త్యాజంపూడి గ్రామములో బహిరంగ వేలం వేయబడును.** కావున ఆసక్తి వున్నవారు సదరు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, అనంతపల్లి సబు రిజిష్ట్రీలో చేరిన త్యాజంపూడి గ్రామం తాలూకు 298 చ॥గ॥ స్థలం, అందలి డో.నెం.1-211రు గల డాబా ఇంటికి హద్దులు:
తూర్పు: వీధి. దక్షిణం: కుచ్చు అప్పల నర్సమ్మ గారి ఇల్లు, స్థలం. పడమర: కొమ్మిరెడ్డి సత్తిబాబు గారి స్థలం. ఉత్తరం: కోడ్సు సూర్యచంద్రం గారి ఇల్లు, స్థలం. ఈ హద్దుల మధ్య 298 చ॥గ॥ స్థలం అందలి డాబా ఇల్లు, యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.

పాట ప్రారంభ విలువ : రూ.12,13,840/-
వేలం తేదీ : 24-06-2023

కె.వి.వి. హరిమోహన్
కొవ్వూరు, — అడ్వకేట్ / కమీషనరు,
06-06-23. కొవ్వూరు. సెల్: 91600 61613

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189